అభ్యంతరాలు ఉన్నచోట బ్రాందీ షాపులొద్దు

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ నగరంలో ప్రజలు అభ్యంతరం తెలిపిన చోట బ్రాందీ షాపులు అనుమతులు రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. పార్టీ సీనియర్ నేత దువ్వా శేషబాబ్జి, సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు బుధవారం ఒక ఒక ప్రకటన విడుదల చేశారు. కాకినాడ నగరంలో సుమారు 36 షాపులకు అనుమతులు ఇచ్చారని, విచ్చలవిడిగా బెల్టుషాపులు వెలుస్తున్నాయని అన్నారు. తాజాగా ఏర్పాటు చేసిన బ్రాందీ షాపుల అమ్మకాలకు నిర్ధిష్ట సమయాలు లేవన్నారు. షాపుల పరిసర ప్రాంతాల్లోనే మద్యం సేవించడం వల్ల శాంతి భద్రతల సమస్యలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. కచేరిపేట యుటిఎఫ్ హోమ్ పక్కన, అన్నమ్మ ట్యాంక్ వద్ద మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ వద్ద గల బ్రాందీ షాపులు తొలగించాలన్నారు.

ఉద్యోగావకాశాలు కల్పిస్తారా..?

▸ సచివాలయాల్లో 800 పైనే ఖాళీ పోస్టులు ▸ భర్తీ కోసం నిరుద్యోగ యువత ఎదురు చూపు ▸ సర్కారుపై ఎన్నో ఆశలు

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారంలో పెద్ద ఎత్తున హామీలు ఇచ్చారు. మెగా డిఎస్‌సి పేరుతో కొన్ని పోస్టులను భర్తీ చేస్తున్నట్లు సిఎం తొలి సంతకం చేశారు. కాని నేటికీ ఒక్క పోస్టు కూడా భర్తీ కాలేదు. సచివాలయాల్లోనూ పెద్ద సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కనీసం వీటినైనా భర్తీ చేస్తారనే ఆశతో నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు.

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

గత ప్రభుత్వం కేవలం సచివాలయ ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసి చేతులు దులుపుకోవడంతో కూటమి సర్కారు చేపట్టనున్న ఉద్యోగాల భర్తీ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సచివాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వం అందిస్తున్న సేవలు గ్రామ, వార్డు స్థాయిలోనే పరిష్కారం అయ్యే విధంగా, ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు చేరవేసే లక్ష్యంతో గత వైసిపి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని అప్పట్లో చెప్పింది. మొత్తం 18 విభాగాల్లో ఉద్యోగులను నియమించారు. అన్ని విభాగాల్లో పలు ఖాళీ పోస్టులు మిగిలి ఉన్నాయి. వాటి భర్తీ కోసం నిరుద్యోగ యువత ఆశగా ఎదురు చూస్తోంది. మరోవైపు పలు కీలక విభాగాల్లో పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో ఆయా గ్రామ, వార్డు పరిధిలో ప్రజలకు సేవలు అరకొరగానే అందుతున్నాయి. సచివాలయ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి అంతా వీటిపైనే ఆధారపడి మండల, జిల్లా కార్యాలయాలకు వెళ్లడం మానేశారు. అయితే కొన్ని విభాగాల్లో ఖాళీలు భర్తీ చేయకపోవడంతో ప్రజలకు సేవలు అందించడంలో ఉన్న సిబ్బంది ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

800 పైనే ఖాళీ పోస్టులు

గ్రామ, వార్డు సచివాలయాల్లో మిగిలి ఉన్న ఖాళీ పోస్టుల భర్తీపై గత ప్రభుత్వం తిరిగి మళ్ళీ చొరవ చూపలేదు. 2019 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా వైసిపి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 319 వార్డు, 1,271 గ్రామ సచివాలయాలు మొత్తంగా 1,590 సచివాలయాల్లో 13,650 పోస్టులు మంజూరు చేసింది. కాకినాడ జిల్లాలో 445 గ్రామ, 175 వార్డు సచివాలయాలుండగా సుమారు 4,500 పోస్టులున్నాయి. ఇందులో కాకినాడ జిల్లాలో 18 విభాగాల్లో 692 ఖాళీలుండగా పలువురు వివిధ శాఖల్లో ఇతర ఉద్యోగాలకు, మరికొందరు వివిధ కారణాలతో సచివాలయ ఉద్యోగాలను వదిలి వెళ్లారు. అనేక కారణాలతో కొంతమంది లాంగ్ లీవ్ లోకి వెళ్లారు. మొత్తంగా 800 పైనే సచివాలయాల్లో ఖాళీలు ఏర్పడ్డాయి.

నిరుద్యోగులు ఎదురుచూపులు

వైసిపి ప్రభుత్వ హయాంలో ఒక్క సచివాలయ వ్యవస్థ ఉద్యోగాలు తప్ప ఇతర శాఖల్లో ఎటువంటి ఉద్యోగాలను భర్తీ చేయలేదు. దీంతో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివిన వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన తరుణంలో జిల్లాలో ఉన్న సచివాలయ ఖాళీ పోస్టులనైనా భర్తీ చేస్తే ఉపాధి లభిస్తుందని అంతా వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులంతా ముక్తకంఠంతో కోరుతున్నారు.

సచివాలయాల్లో ఖాళీ పోస్టుల వివరాలు

పోస్టు పేరు	ఖాళీలు
1. పంచాయతీ సెక్రెటరీ గ్రేడ్-5	21
2. పంచాయతీ సెక్రటరీ గ్రేడ్-6 (డిజిటల్ అసిస్టెంట్)	32
3. వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్	07
4. వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ	10
5. వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ గ్రేడ్-2	39
6. వార్డ్ ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ	13
7. వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్స్ సెక్రటరీ గ్రేడ్-2	13
8. వార్డ్ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ గ్రేడ్-2	19
9. వార్డ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ గ్రేడ్-2	12
10. మహిళా సంరక్షణ కార్యదర్శి	85
11. ఎఎన్ఎం గ్రేడ్-3	60
12. విలేజ్ సర్వేయర్ గ్రేడ్-3	14
13. విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్	01
14. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గ్రేడ్-2	92
15. యానిమల్ హస్బండ్రీ అసిస్టెంట 150	
16. విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట	04
17. విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట	48
18. ఇంజనీరింగ్ అసిస్టెంట్ గ్రేడ్-2	31

ఇసుక సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-పిఠాపురం

మహాసభలో మాట్లాడుతున్న జిల్లా కన్వీనర్ రాజశేర్

సిపిఎం పిఠాపురం మండల రెండో మహాసభ బుధవారం స్థానిక లయన్స్ క్లబ్ కల్యాణ మండపంలో సీతారాం ఏచూరి నగర్‌లో నిర్వహించారు. సిపిఎం నాయకులు కె.విశ్వనాథం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోనేటి రాజు అధ్యక్షతన నిర్వహించిన మహాసభకు జిల్లా సిపిఎం కన్వీనర్ ఎం.రాజశేఖర్, డి.శేషబాబ్జి, కరణం ప్రసాద్ రావు హాజరై మాట్లాడారు. ఇటీవల కాలంలో ఏలేరు నీటి ప్రవాహానికి గండ్లు పడి ముంపుతో నష్టపోయిన రైతులకు తూతూమంత్రంగా నష్టపరిహారం చెల్లించారన్నారు. ఇది ఎంత మాత్రం సరిపోదన్నారు. నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని, గండ్ల వల్ల పొలాల్లో ఇసుక మేటలు వేశాయని ప్రభుత్వమే సదరు భూములను వ్యవసాయనికి ఉపయోగపడేలాగా చర్యలు చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం మేము అధికారులకు వస్తే ఇసుక ఉచితంగా సరఫరా చేస్తామని చెప్పారని, కానీ నేటికీ ఇసుకను అందుబాటులోకి తేకపోవడంతో నిర్మాణరంగా కార్మికులు ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణం ప్రభుత్వం ఎక్కడైతే ఇసుక రిచ్ లు ఉన్నాయో గుర్తించి వాహనాలను పెట్టి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ ట్రూఅప్, ఈడి సర్దుబాటు ఛార్జీలు భారం మోపడం సరికాదన్నారు. తక్షణం వాటిని రద్దు చేయాలన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ పరిహారం తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సూర్యనారాయణ, నందీశ్వర రావు, రాజేష్, శ్రీను, అప్పారావు, గోవిందాచారి, స్టాలిన్, సూర్యచక్రం, గోపాలకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మండల కన్వీనర్‌గా కుంచే చిన్న

అనంతరం నూతన సిపిఎం మండల కన్వినింగ్ కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా కుంచే చిన్న, కమిటీ సభ్యులుగా కోనేటి రాజు, కె.మణి, కె.నాగేశ్వరరావు, మణికంఠ, వీరబాబు, తులసిలను ఎన్నుకున్నారు.

ఆదిత్యలో అంతర్జాతీయ మోల్ దినోత్సవం

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మోల్ దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఇఇవిఎల్.నాయుడు తెలిపారు. డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులు నూతన అంశాలను తెలుసుకోవాలని, పరిశోధన రంగంలో ఉత్తమ స్థితిని పొందాలని అన్నారు. ఈ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన సీనియర్ రసాయన శాస్త్ర ఉపన్యాసకులు ఇవిఎస్ సుబ్రహ్మణ్యం ప్రోటాన్ ఐస్కాంత అనునాదం అనువర్తనాలను విద్యార్థులకు వివరించారు. ప్రయోగశాలలో విద్యార్థులు నేర్చుకోవాల్సిన అంశాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆర్టికల్ ప్రిపరేషన్, ప్రాజెక్ట్ ప్రజెంటేషన్ పోటీల్లో విజేతలకు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను ముఖ్య అతిథులకు అందించారు. వీరిని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జి మూర్తి, కెమిస్ట్రీ విభాగాధిపతి కె.సురేష్ కుమార్, అధ్యాపకులు వి.సోమేశ్వరరావు, కె.నాగు, కె.వీరబాబు, బి.దివ్య పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న పశు వైద్య సిబ్బంది

పశువులకు రోగ నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-కాజులూరు

పశువ్యాధుల నిర్ధారణకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పశువైద్యశాల వైద్యులు చింత శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండలంలోని దుగ్గుదుర్రు, కుయ్యేరు, ఉప్పుమిల్లి, కోలంక, పల్లిపాలెం నామవానిపాలెం, పెదలంక గ్రామాల్లో రైతు క్షేత్రాలకు వెళ్లి ఆవులు గేదలు, గొర్రెలు, మేకలు పందులకు పరీక్షల నిమిత్తం సాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా దుగ్గుదుర్రు పశు వైద్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో పశువులు వ్యాధులు సంక్రమిస్తున్నాయని ఈ వ్యాధుల ఏ రకంగా వస్తున్నాయనేది గుర్తించేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యాధి నిర్ధారణ అనంతరం వ్యాక్సిన్ వేస్తామన్నారు. ఈ వైద్య నిర్ధారణ పరీక్షల్లో కఠ్రండ్ల రామకోటేశ్వరరావు, సిబ్బంది సత్యనారాయణ, అరుణ్ కుమార్, వి.దుర్గాప్రసాద్‌చ, సుష్మ, గంగ, ఝాన్సీ పలువురు రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

ప్రజాశక్తి-కాజులూరు

ఉత్తమ ఉపాధ్యాయులున సత్కరిస్తున్న ఉపాధ్యాయ బృందం

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన కాజులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం పంపన కృష్ణమూర్తి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు చింతా నారాయణమూర్తిని బుధవారం ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు జె.శామ్యూల్ బెన్‌హర్ అధ్యక్షతన పాఠశాల యాజమాన్య కమిటీ, ఉపాద్యాయ బృందం, గ్రామస్తులు, విద్యార్థులు కలిసి వారిని ఘనంగా సత్కరించారు. ఎంఇఒలు జె.డేవిడ్, పి జాన్ సన్మాన గ్రహీతలు విద్యాశాఖకు చేసిన సేవలను కొనియాడారు. అవార్డులు కొంతమందికి గౌరవాన్ని తీసుకువస్తే కొంతమంది అవార్డులకే గౌరవాన్ని తీసుకువస్తారన్నారు. ఆ కోవకే చెందిన ఈ ఇద్దరినీ గుర్తించి విద్యాశాఖ అవార్డుకు ఎంపిక చేయడం శుభ పరిణామం అన్నారు. స్టాఫ్ సెక్రటరీ కె.హరినాథ్ మాట్లాడుతూ వీరిద్దరూ పాఠశాలకు మూల స్తంభాలు వంటివారు అని తెలిపారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పి.పద్దరాజు ప్రసంగించారు. అయితపూడి హెచ్ఎంలు కె.పద్మావతి, తణుకువాడ ప్రధానోపాధ్యాయులు ఎంవివి.సుబ్బారావు జాన్ ప్రసాద్, కాశి ప్రసాద్, రమణ మూర్తి, చిట్టిబాబు, సాంబశివ రావు వెంకట రమణ శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధి పనులపై ఎంపిడిఒ సమీక్ష

ప్రజాశక్తి -కరప

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ, అధికారులు

స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలోఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌లతో ఎంపిడిఒ ఎం.అనుపమ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం మండల అధికారి రమణ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎపిడి వసంత మాధవి పాల్గొన్నారు. ఎంపిడిఒ మాధవి మాట్లాడుతూ మండలంలో 27 పశువుల షెడ్లు మంజూరు అయ్యాయని, ఒక్కొక్క షెడ్డుకు రూ.రెండు లక్షలు మంజూరు అవుతుందని తెలిపారు. లబ్ధిదారులు రూ.20,000 వెచ్చించాలని తెలిపారు. ప్రతి ఉపాధి కూలీకి వంద రోజులు పని దినాలు కల్పించాలని, హౌసింగ్‌లో 90 రోజులు పని దినాలు, చెరువుల పూడికతీత పనులు, రోడ్ల ఇరువైపుల చెట్లు పెంపకం, మునగ తోటలు పెంపకం తదితర అంశాలలో పనులు కల్పించే విధంగా చేపట్టివే ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వంలో వివిధ దశలలో ఉన్న ఇళ్లకు మంజూరు చేసిన నిధుల వివరాలు ఎపిడి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ ఎస్.సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఎంపిపి భర్త గంగాధర్‌కు మల్లాడి పరామర్శ

ప్రజాశక్తి- తాళ్లరేవు

గంగాధర్ నుపరామర్శిస్తున్న మల్లాడి కృష్ణారావు

అనారోగ్యంతో బాధ పడుతున్న ఎంపిపి సునీత భర్త రాయుడు గంగాధర్‌ను పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు బుధవారం పరామర్శించారు. గంగాధర్ కొద్ది కాలంగా కిడ్నీకు సంబంధించిన అనారోగ్యంతో బాధ పడుతూఐ చెన్నయ్‌లో చికిత్స పొందుతున్నారు. ఎంపిపి కుటుంబానికి మల్లాడి ధైర్యం చెప్పారు. అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. మల్లాడి కృష్ణారావుతో పాటు, స్థానిక ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చెన్నై హాస్పిటల్ వైద్యులు, యాజమాన్యంతో మాట్లాడి సహకారం అందిస్తున్నట్టు ఎంపిపి సునీత తెలిపారు.

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - సామర్లకోట, పెద్దాపురం, తాళ్లరేవు

రైతాంగ సమస్యలపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సర్వే గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సామర్లకోట మండల తహశీల్దార్ కె.చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. బుధవారం సామర్లకోట మండలం ఉండూరులో రీ సర్వే గ్రామసభలో ఆయన ప్రజలు, రైతుల నుంచి వినతులు స్వీకరించారు. రేషన్ కార్డులు, పింఛన్ల సమస్యలపై ప్రజలు ముందుకు రాగా వాటికోసం ఆన్‌లైన్ దరఖాస్తు విధానం పాటించాలని ఆయన సూచించారు. ఈ గ్రామసభలో గ్రామ సర్పంచ్ సత్యాడి ధనలక్ష్మి, మాజీ సర్పంచ్ కొప్పిరెడ్డి రాధాకృష్ణ, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ వై.శ్రీనివాస్, మండల సర్వేయర్ పి.సీతారామాచార్యులు, గ్రామ సర్వేయర్లు సిహెచ్.నర్సింహమూర్తి, బి.జనార్దన్, ఎస్.దయాకిరణ్, డి.మోషే, విఆర్ఒలు కె.చంద్రబాబు, ఆర్.కొండలరావు, ఎం.దుర్గాప్రసాద్, ఎండి ఖాదర్ వలీ పాల్గొన్నారు.

తాళ్లరేవులో ప్రజలతో మాట్లాడుతున్న తహశీల్దారు

పెద్దాపురంలో..

పెద్దాపురం మండలంలోని గోరింట సచివాలయంలో గ్రామ సర్పంచ్ పచ్చిపాల మేరీకుమారి అధ్యక్షతన జరిగిన రీ సర్వే గ్రామ సభలో తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ పచ్చిపాల సుబ్బారావు, మండల సర్వేయర్ సామోరు, విలేజ్ సర్వేయర్ అంజలి, విఆర్ఒ ఖండవల్లి బాబూరావు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

తాళ్ళరేవు మండలం చొల్లంగి పంచాయితీలో నిర్వహించిన గ్రామసభలో తహశీల్దార్ పితాని త్రినాథరావు, స్థానిక నాయకులు బూరెల వెంకటరాజు, కట్టా త్రిమూర్తులు మాట్లాడారు. ఎఎంసి మాజీ చైర్మన్ మందాల సూర్యనారాయణ, ఉప సర్పంచ్ స్వర్ణ రాజు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా. భూ విస్తీర్ణంలో తేడాలకు సంబంధించి 11, పేరు మార్పుకు సంబంధించి 6, మెరక, పల్లం భూముల్లో తేడాలపై 2 దరఖాస్తులు ఇతర సమస్యలకు సంబంధించి 2 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్ఐ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ షఫీ పంచాయతీ కార్యదర్శి పోతాబత్తుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

34 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణవాటికలు

ప్రజాశక్తి - పెద్దాపురం

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపిడిఒ శ్రీలలిత

అంగన్వాడీ కేంద్రాల్లో బాలలకు పోషకాహారం అందించే కార్యక్రమంలో భాగంగా 34 కేంద్రాలు పోషణ వాటికలకు ఎంపికయ్యాయని ఎంపిడిఒ శ్రీలలిత తెలిపారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఒ జి.ఉష అధ్యక్షతన నిర్వహించిన పోషణ వాటికల అవగాహన సదస్సులో ఆమె ప్రసంగించారు. పోషణ వాటికలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. మండల ఉద్యాన శాఖ అధికారి ఎన్.సుజాత మాట్లాడుతూ పోషణ వాటికల్లో పెంచే మొక్కలు, కూరగాయలు, పండ్ల చెట్ల పెంపకంపై అవగాహన కల్పించారు. సిడిపిఒ ఉష మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల వద్ద స్థలం లేకపోతే సమీపంలో స్థలం సేకరించి పోషణ వాటికలను ఏర్పాటు చేస్తారన్నారు. ఈ పోషణ వాటికలో కూరగాయలు, ఆకుకూరలు, ఔషధ మొక్కలు, పండ్ల చెట్లు పెంచుతారన్నారు. ప్రస్తుతం ఉసిరి, మునగ, కరివేపాకు, బొప్పాయి, నిమ్మ, దానిమ్మ మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ సదస్సులో ఇఒపిఆర్‌డి రమణ, అంగన్వాడీ సూపర్వైజర్లు చంద్రకళ, రమణమ్మ, ఉమాదేవి పాల్గొన్నారు.

ఆదిత్యలో కెరీర్ గైడెన్స్ వర్క్‌షాప్

ప్రజాశక్తి-గండేపల్లి

సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అగ్రికల్చర్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్, కెరీర్ గైడెన్స్‌పై రెండురోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహించినట్లు విశ్వవిద్యాలయం డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ వర్క్ షాప్ లో డీన్-కెరీర్ డెవలప్‌మెంట్ ప్రొఫెసర్ జెడి.వెంకటేష్ విద్యార్థులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. విజ్ఞానదాయకంగా సాగిన రెండు రోజుల వర్క్ షాప్ లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ బి.కృష్ణకాంత్ మాట్లాడుతూ ఇటువంటి వర్క్ షాప్‌లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కలగడమే కాక, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పాత్రలు కొనసాగించడం వరకు విభిన్న అవకాశాలు అన్వేషించడంలో వారికి ఎంతగానో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.

ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

పోలీస్ అమర వీరుల త్యాగాలు మరువలేనివి

ప్రజాశక్తి-కాజులూరు

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరుగు లేనివని బంధనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి అన్నారు. బుధవారం మండలంలోని గొల్లపాలెంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బంధనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి ఆధ్వర్యంలో వెయ్యి మంది విద్యార్థులతో కాజులూరు సెంటర్ నుండి పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుమలవేణి మాట్లాడుతూ దేశరక్షణలో గ్రామ రక్షణలో పోలీసు త్యాగాలు మరువులేనివని ఈ రక్షణలో అనేకమంది పోలీసులు ప్రాణ త్యాగం చేశారన్నారు వారికి గుర్తుగా అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామని ఆమె తెలిపారు. ఈ ర్యాలీలో ఎస్ఐ మోహన్ కుమార్, స్థానిక నాయకులు కోట తాతబ్బాయి, పెంకే రవితేజ, అంగర కృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని కొడవలిలో పోలీసులు దాడి చేసి 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. నాటు సారా కాస్తున్నారన్న సమాచారంతో ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. బెల్లపు ఊటను ధ్వంసం చేసి గ్యాస్ సిలిండర్, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పిల్ల అంబేద్కర్‌ను అరెస్టు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

చోరీ కేసులో నిందితుని అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

మోటార్ సైకిల్ చోరీకేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. కె.గంగవరం మండలం కుందూరు గ్రామానికి చెందిన గుత్తుల వెంకట్ పవన్‌కు చెందిన మోటార్ సైకిల్ ఆగస్టు నెలలో చోరీ గురైంది. దీనిపై కె.గంగవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడు అయినా ఇంటి సురేంద్ర ను కాకినాడలో అరెస్టు చేసినట్లు ఎస్ఐ జానీ బాషా తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి మోటార్ సైకిల్ తిరిగి స్వాధీనం చేసుకున్నారు. నిందితుని రామచంద్రాపురం జుడిసియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో హాజరు పరచగా రిమాండ్ విదించారని ఎస్ఐ వివరించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -సామర్లకోట

సామర్లకోట మండలం గొంచాల బైపాస్ రోడ్డు జంక్షన్ వద్ద బుధవారం కారు ఢీకొట్టిన ప్రమాధంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కొత్తగా నిర్మించిన బైపాస్ రోడ్డుమీదుగా వెళుతున్న కారు మోటారు సైకిల్‌ను ఢీ కొట్టడంతో మోటారు సైకిల్‌పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులు సామర్లకోట మండలం పి. వేమవరం గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. గాయపడ్డ వ్యక్తులను ఆటోలో ఆసుపత్రికి తరలించారు.

15 లీటర్ల సారా స్వాధీనం వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి మండలం కె.గోపాలపురం గ్రామ శివారున నాటు సారా తయారు చేస్తున్నారని సమాచారం తెలుసుకున్న ఎస్ఐ శివనాగు సిబ్బందితో దాడి చేశారు. అదే గ్రామానికి చెందిన ముత్యాలును అరెస్టు చేసి అతని వద్ద 15 లీటర్ల నాటు సారాయి మరియు అతని ఆధీనంలో ఉన్న 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసిన గండేపల్లి ఎస్సై యు వి శివ నాగబాబు మరియు ఆయన సిబ్బంది. కేసు నమోదు పెద్దాపురం కోర్టులో హాజరు పెట్టగా రిమాండ్ విధించినట్టు ఎస్ఐ తెలిపారు.

కృష్ణంరాజును కలిసిన వైసిపి నాయకులు

ప్రజల పక్షాన పోరాడుదాం

వైసిసి నేత ముదునూరి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేలా ప్రజల పక్షాన పోరాడుదాం అని వైసిపి నేత ముదునూరి మురళి కృష్ణంరాజు అన్నారు. ధర్మవరంలోని తన నివాసంలో బుధవారం వైసిపి నేతలు, సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు ఆటో యూనియన్ కార్మికులు మురళీకృష్ణంరాజును కలిసి అభినందించారు. ఇటీవల పార్టీలో చేరిన మురళీ రాజు నివాసంలో వైసిపి నేతలు మురళి రాజును కలవడంతో పార్టీ బలోపేతం అవుతుందని వైసిపి నేతలు అన్నారు. మురళి కృష్ణంరాజు మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రజలు పడుతున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఎవరూ అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి సర్పంచ్ సకురు గుర్రాజు, కోన బాబ్జి, ఎంపిటిసి లొండ బాబు, దేవర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోటలో మెప్మా మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట బుధవారం సంత మార్కెట్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మెప్మా అర్బన్ మార్కెట్ ను బుధవారం ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు, గ్రూపులు తయారు చేసిన పలు ఉత్పత్తులను ఈ మార్కెట్లో విక్రయానికి ఉంచారు. ప్రతి నెలా బుధవారం మెప్మా అర్బన్ మార్కెట్‌ను సామర్లకోటలో ఏర్పాటు చేస్తామని, ముఖ్యంగా మహిళలను ఆర్థికంగా ఆదుకునే దిశగా ఈ మార్కెట్‌ను ఏర్పాటు చేసినట్లు మెప్మా కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. తినుబండరాలు, వస్త్రాలు, అల్లికల వస్తువులు, పలు డ్రై ఫ్రూట్స్ వంటి వస్తువులు అర్బన్ మార్కెట్లోని స్టాల్స్ లో విక్రయానికి ఏర్పాటు చేశారు.

ధాన్యం కొనుగోలుపై సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి -కరప

కరప మండలం మహిళా సమాఖ్య భవనంలో ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు చేసేందుకు సంబంధిత సిబ్బందికి పలు అంశాలపై శిక్షణ ఇచ్చినట్టు వ్యవసాయ అధికారి ఎ.రాజేష్ తెలిపారు. బుధవారం రైతు సేవా కేంద్రాల్లో నియమించిన డేటా ఎంట్రీ ఆపరేటర్, టెక్నికల్ అసిస్టెంట్, హెల్పర్, ఆర్ఎస్‌కె ఇన్‌ఛార్జి కస్టోడియన్ ఆఫీసర్ సొసైటీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలు, డాటా ఎంట్రీ, తేమ నిర్ధారణ మీటర్ పనితీరుపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎన్.సత్యనారాయణ, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

అధికారులతో మాట్లాడుతున్న మల్లాడి కృష్ణారావు

అధికారులతో మల్లాడి సమావేశం

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి స్లం క్లియరెన్స్ బోర్డ్ అధికారులతో బుధవారం పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను చర్చించారు. హౌసింగ్ స్కీమ్ ద్వారా లోన్ పొంది ఇల్లు కట్టుకున్న వారికి పెండింగ్లో ఉన్న లోన్ అమౌంట్లను త్వరగా రిలీజ్ చేయాలని కోరారు. ఇల్లు నిర్మాణం పూర్తయిన వారికి తక్షణమే ఇళ్ల పట్టాలు లబ్ధిదారులు ఇవ్వాలన్నారు.

ఎంఎల్ఎ అశోక్ అభిమానుల సందడి

ప్రజాశక్తి - యానాం

యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్,లక్ష్మి స్నేహ దంపతులకు బుధవారం కుమారుడు పుట్టిన సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు, వర్తకులు సందడి చేశారు. స్థానిక చిన్నా సెంటర్‌లో సాయంత్రం బాణా సంచా కాల్చి అనంతరం కార్యకర్తల కోలాహలం మధ్య భారీ కేక్ కట్ చేసి సందడి చేశారు. కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు స్వీట్స్, కేకులు పంచి కాసేపు సందడి చేశారు.

నేడు తాగు నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం

యానాం రక్షిత మంచినీటి సరఫరా విభాగంలో నిర్వహణ పనులు జరుగుతున్నందున ఈ నెల 24న సాయంత్రం పలు ప్రాంతాలకు నీటి సరఫరా ఉండదని ప్రజాపనుల శాఖ అసిస్టెంట్ ఇంజనీరు కాళ్ల నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా మెట్టకూరు, గోపాల్‌నగర్, అంబేద్కర్ నగర్, ఫ్రాన్స్‌తిప్ప, కురసాంపేట ప్రాంతాలవారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

కట్టమూరులో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - పెద్దాపురం

కట్టమూరులోని గొల్లల దిబ్బ వద్ద బుధవారం మండల వ్యవసాయ అధికారి కె.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎంఐపి పీడీ ఎన్.వరప్రసాద్, డిడి హరి మాట్లాడారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించటం ద్వారా సరైన సమయంలో చీడపీడలను నివారించి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ఎఒ కె.సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు చేపట్టవలసిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కట్టమూరు పరిసరాల్లో పండిస్తున్న వరి వంగడాలు, వరి పంటను ఆశించే పురుగులు, తెగుళ్లు, వాటి లక్షణాలు, నివారణ పద్ధతులపై వరి పొలాలలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఇ ఒఎన్‌వివి ప్రసాద్, స్రవంతి, మేడిది శ్రీనివాస్, మాదిరెడ్డి రామకృష్ణ, సుందరపల్లి శివ నాగరాజు, గరగ విజయ్, వసంతరావు, పబ్బు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సునీతను పరామర్శిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

వేధించిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

ప్రజాశక్తి -కరప

ఫీల్డ్ అసిస్టెంట్ పులపకూర సునీతను వేధింపులకు గురి చేసి కులవివక్షతో అవమానపరిచిన వ్యక్తులపై వెంటనే ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసును నమోదు చేసి అరెస్టు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. టేకుమూడి ఈశ్వరరావు, విప్పర్తి శ్రీనివాసరావు, జక్కల చిన్నారి, దుప్పి అదృష్టదీపుడు, రవ్వ నాగేంద్రరావు బుధవారం ఆత్మహత్యా యత్నానికి పాల్పడి కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న సునీతను పరామర్శించారు.



ఆర్థిక సాయం అందిస్తున్న ముదునూరి

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-శంఖవరం

అచ్చంపేటలో ఇటీవల ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబానికి వైసిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణంరాజు ఆర్థిక సాయం అందించారు. బుధవారం ఆయన అచ్చంపేటకు వచ్చి బాధితుడు చింతపల్లి గుర్రాజుకు రూ.10 వేల నగదు, 50 కేజీలు బియ్యం అందించారు. ఈ సందర్భంగా గుర్రాజు వారికి కృతజ్ఞతలు తెలిపారు.
శంఖవరం 2 ఆర్థిక సాయం అందిస్తున్న మురళీ కృష్ణం రాజు

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఫేస్‌బుక్ బృందం ఆధ్వర్యంలో స్థానిక ప్రాంతీయ ప్రభుతాసుపత్రిలో నిర్వహిస్తున్న మాతృత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆసుపత్రికి వైద్య సేవల కోసం వచ్చిన 150 మంది గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఫేస్‌బుక్ అడ్మిన్ పెదిరెడ్డి నరేష్ మాట్లాడుతూ సామర్లకోట పట్టణానికి చెందిన కమ్మిల అజయ్ జయంతి సందర్భంగా అజయ్ స్నేహితులు, కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో ఈ పౌష్టికాహార పంపిణీ జరిపామన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్ స్నేహితులు, కుటుంబ సభ్యులు, ఫేస్‌బుక్ బృంద సభ్యులు పాల్గొన్నారన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కోటనందూరు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని కోటనందూరు ఎస్ఐ టి.రామకృష్ణ అన్నారు. బుధవారం మదర్ విద్యాసంస్థల్లో డిగ్రీ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైబర్ నేరాలు పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మారిన ఆధునిక యుగంలో సైబర్ నేరాలు అధికమవుతున్నాయని సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి విద్యార్థులు తమ విలువైన జీవితాన్ని, భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. ఫేస్‌బుక్, ఒటిపిలు, ఆన్‌లైన్ రుణాలు, ఆన్‌లైన్‌గేమ్‌ల ద్వారా సైబర్ నేరగాళ్ల యువతను మోసగిస్తున్నారని వీటిలో పట్ల విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మీకు వచ్చే ఆన్‌లైన్ పార్సెల్స్‌లో మాదకద్రవ్యాలు ఉన్నాయని మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేస్తామంటూ ఫోన్ల ద్వారా బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిపారు. ఫేస్‌బుక్, వాట్సాప్‌లో వ్యక్తిగత సమాచారాన్ని పొందుపరచవద్దని విద్యార్థులకు సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు సేకరించి వేధించే అవకాశం ఉందని అన్నారు.

ఎంఎల్‌సి ఓటర్ నమోదుపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎంఎల్‌సి ఎన్నికల ఓటర్ నమోదుపై అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి అన్నారు. బుధవారం సాయంత్రం పెద్దాపురం మండలం దివిలి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీ కుమారి అధ్యక్షతన జరిగిన ఓటర్ నమోదుపై అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు నమోదు చేసుకోవడంతోపాటు ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థులందరికీ ఆపార్ ఐడిలు అవసరం

ప్రజాశక్తి -గొల్లప్రోలు

ప్రజలందరికీ ఆపార్ ఐడీలు అవసరమని భవిష్యత్తులో విద్యార్థులందరికీ ఆపార్ ఐడి గుర్తింపు ద్వారా దేశవ్యాప్తంగా ఉద్యోగాలు ఉన్నత చదువులు ఆపార్ ఐడితోనే చేర్చుకుంటారని పెద్దాపురం ఉప విద్యాశాఖ అధికారి ఎంఇఒలు నాయుడు వెంకటేశ్వరరావు, బి.శివప్రసాద్ తెలిపారు. గొల్లప్రోలు విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విద్యాశాఖ కమిషనర్ సీతారామరాజు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆపార్ ఐడి సమస్యలపై మాట్లాడారు. డిఇఒ పి.రమేష్‌చ, ఆర్‌జెడి జి.నాగమణి మండలంలోని హైస్కూల్, ప్రైమరీ కలిపి 51 మంది హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

రౌతులపూడిలో అన్నదానం

ప్రజాశక్తి-రౌతులపూడి

మండల కేంద్రమైన రౌతులపూడిలో దసరా ఉత్సవాలను పురస్కరించుకుని కనకదుర్గ ఆలయం ఆవరణలో బుధవారం శ్రీనివాస వర్తక సంఘం ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి యాత్రికులు విచ్చేసి అన్నదానము స్వీకరించారు.

రైతులతో మాట్లాడుతున్న ఎఒ

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి-కోటనందూరు

పౌరసరఫరాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు రైతుల ఇష్ట ప్రకారం నచ్చిన రైస్ మిల్లుకే ధాన్యాన్ని అమ్ముకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం కెఎం.మల్లవరం, జగన్నాధపురం గ్రామాల్లోనూ గ్రామ సభలు నిర్వహించినట్టు తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఉన్న ఖరీఫ్ వరి పంటలను పరిశీలించారు. వరి పొలాలకు సోకిన తెగులను నివారణకు వాడవలసిన క్రిమిసంహారక మందులను రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమారి, వ్యవసాయ సహాయకులు అశ్విని, జ్యోతి పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు రక్షణ గోడ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

గ్రామంలోని జెల్లావారి పేటకు చేరువలో ఉన్న శ్మశాన వాటికకు రక్షణ గోడను ఏర్పాటు చేసి, ఆధునీకరణ పనులు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరారు. శ్మశాన వాటికకు వెళ్లే దారి రెండు వైపులా తుప్పలతో మూసుకుపోయిందని, నడిచి వెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉందని స్థానిక సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవకి తెలిపారు. పంచాయతీ నుంచి నిధులు కేటాయించి శ్మశాన వాటిక అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకపల్లి చిరంజీవి, సుందరపల్లి సత్యనారాయణ, పోలినాటి భైరవమూర్తి, ఐతే గోవిందు, లంక సంజీవరావు, మడికి రామారావు, నేరేడిమిల్లి త్రిమూర్తులు ఉన్నారు.

రూ.50 లక్షలతో రహదారికి మరమ్మతులు

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

వివరాలు వెల్లడిస్తున్న ఎంఎల్ఎ సత్యప్రభ

ఏలేశ్వరం నుండి జె.అన్నవరం రహదారికి రూ.50 లక్షలతో తాత్కాలిక మరమ్మతులు చేపడతామని ఎంఎల్ఎ వరుపుల సత్య ప్రభ అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఏలేశ్వరం నుంచి జె.అన్నవరం రహదారి అధ్వానంగా తయారైనప్పటికీ వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే ఐదేళ్ల నుండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. రహదారులు నిర్మాణం చేపడతామని వైసిపి ప్రభుత్వం హామీ ఇచ్చి పట్టించుకోకపోవడంతోనే రహదారి అద్వానంగా తయారైంది అన్నారు. రహదారి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. గత రెండు నెలల క్రిందటే రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దష్టికి తీసుకువెళ్లానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితోనే తాత్కాలిక రహదారి నిర్మాణానికి 50 లక్షల నిధులు మంజూరు చేశారన్నారు.

సేంద్రియ ఎరువులు వినియోగించాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

రైతన్నలు అధిక దిగుబడి పొందేందుకు, పెట్టుబడి తగ్గి లాభాలు సాధించేందుకు సేంద్రీయ ఎరువులను వినియోగించాలని మండల వ్యవసాయ అధికారిని బి.జ్యోతి అన్నారు. మండలంలోని పేరవరం గ్రామంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సేంద్రియ ఎరువులు తయారీ వినియోగంపై రైతులకు వివరించారు. రైతులు పంటలతో పాటు పాడి పరిశ్రమను నిర్వహిస్తే సేంద్రియ ఎరువు ఉచితంగా లభిస్తుందన్నారు. ఉద్యాన శాఖ అధికారి శ్రీవల్లి అరటి, పామాయిల్, పందిరి కూరగాయల పంటల సాగుపై రైతులకు వివరించారు. కె.సింహాద్రి, టి.సీతారామయ్య, రైతులు కర్రి సూర్యప్రకాశరావు, డేగల సత్యనారాయణ, ఏలూరి రాంబాబు, కంపరపు చెల్లారావు, చెరకు శ్రీను, వేమగిరి సత్యానందం పాల్గొన్నారు.

MUNICIPAL CORPORATION
RAJAMAHENDRAVARAM

e-Procurement Tender Notice dt. 21-10-2024

Tender Notice No. 55, 128, 130, 131, 132, 135 & 136 / MCR / General/2024-25 with total EC Value of **Rs. 1,16,97,684/-**

Name of the Scheme	**General Funds**
No. of Works	07 Works
Bid Document download starting date	21-10-2024 at 09.00 P.M
Bid Document download end date	05-11-2024 at 2.00 P.M
Last date and time for receipt of Bids	05-11-2024 at 2.30 P.M
Commercial Bid Opening Date	05-11-2024 at 3.00 P.M

Name & Address of the Concerned Officer Commissioner, Municipal Corporation, Rajamahendravaram.
Further details can be seen @ e-procurement market place at WWW.tender.apeprocurement.gov.in

Sd/- **KETAN GARG**, IAS,
Commissioner
Municipal Corporation, Rajamahendravaram

ఆర్‌ఎంపి బెన్నబాబుకి పురస్కారం

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం గ్రామానికి చెందిన ఆర్‌ఎంపి వైద్యుడు పదిలం బెన్నబాబుకి మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డ్ లభించింది. గత మూడు దశాబ్దాలుగా విద్య, వైద్య రంగాలలో అనేక సేవలు అందించినందుకు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఆయనకు ఈ అవార్డు అందించింది. మంగళవారం హైదరాబాదు తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ప్రముఖుల సమక్షంలో ఈ అవార్డ్‌ను ప్రధానం చేసారు. అనంతరం ఆర్‌ఎంపి వైద్యుడు బెన్నబాబు మాట్లాడుతూ తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. బెన్నబాబును పలువురు నాయకులు, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

పురస్కారం అందుకుంటున్న బెన్నబాబు

పుట్టిన రోజు వేడుకలు పాల్గొన్న దడాల బుజ్జిబాబు

మాజీ ఎంపీ హర్షకుమార్ పుట్టినరోజు

ప్రజాశక్తి- తాళ్లరేవు

అమలాపురం మాజీ ఎంపీ జివి.హర్ష కుమార్ పుట్టినరోజు సందర్భంగా పోలేకుర్రు మాజీ సర్పంచ్ దడాల బుజ్జి బాబు ఆధ్వర్యంలో తాళ్లరేవులోని మానసిక వికలాంగుల పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే కేక్ కటింగ్ చేయించి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుజ్జిబాబు మాట్లాడారు. గతంలో అమలాపురం నియోజకవర్గ ప్రజలకు విశేష సేవలు అందించడమే కాక ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా మాజీ ఎంపీ హర్ష కుమార్ అండగా నిలుస్తున్నారని తెలిపారు.

పోటీలకు ఎంపికైన జట్టుతో సిబ్బంది

ఖోఖో క్రీడాకారుల శిక్షణ ముగింపు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో మూడు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి ఖోఖో టీమ్ శిక్షణ తరగతులు బుధవారం ముగిసాయి. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు జిల్లా ఖోఖో కార్యదర్శి పట్టాభి, సామర్లకోట మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబబా జాన్ మోజెస్, క్రీడాకారులు ఊబా జాన్ కెనడీ స్థానిక కౌన్సిలర్ పాలిక కుసుమ చంటిబాబు ఆధ్వర్యంలో గురువారం నుంచి జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు మూడు రోజులుగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోటీలకు ఎంపికైన 18 మంది క్రీడలకు కార్యదర్శి పట్టాభి ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను అందజేసారు. వీరంతా గురువారం చిత్తూరు జిల్లా కాణిపాకంలో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటున్నట్టు ఆయన చెప్పారు. కాగా రాష్ట్రస్థాయి పోటీలకు వెళుతున్న క్రీడాకారులను అతిథులు అభినందించారు.

సాత్విక్‌ను అభినందిస్తున్న అధ్యాపకులు

బాడ్మింటన్ టీమ్‌కు సాత్విక్

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థి ఎం.సాత్విక్ ఇటీవల ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ నిర్వహించిన జెఎన్‌టియుకె ఇంటర్ కాలేజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచారు. జెఎన్‌టియుకె బ్యాడ్మింటన్ టీమ్‌కు ఎంపికైనట్టు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎంపికైన అభ్యర్థి చెన్నైలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొంటాడనిశ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సాత్విక్‌ను, శిక్షణ ఇచ్చిన కోచ్‌ను శ్రీనివాస రెడ్డి , ప్రో వైస్ ఛాన్సిలర్ డాక్టర్ ఎస్. రమాశ్రీ, డీన్ ప్రొఫెసర్. వి.సత్యనారాయణ, డాక్టర్ ఎన్ రవి శుభాకాంక్షలు తెలిపారు.

CHANGE OF NAME

I, SAYYED MOHAMMAD RASULILLA (New Name), S/o MEER, Passport No: M1687734, R/o D.No.7-45, Masque Street, Ambedkar Bomma, Samisragudem, Nidadavole Mandal, East Godavari District. Changing my Name from SYED MOHAMAD RASULILLA(Old Name) to SAYYED MOHAMMAD RASULILLA (New Name). Hence forth Iam being called as SAYYED MOHAMMAD RASULILLA (New Name). For All Purposes.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, రాజమహేంద్రవరం
I.P.No.22 / 2024

Between:-
1. కుమ్మరి పురుగు వెంకట తిరుమలరావు S/o.చిన తిరుపతిరావు, హిందు,వయస్సు 65 సంllలు,డోరు.నెం.32-1-32, కె.వి.ఆర్.స్వామి రోడ్డు, రాజమండ్రి ...పిటీషనర్
మరియు
1. అద్దంకి రమణ మరియు వగైరాలు ...రెస్పాండెంట్స్

To.
5వ, రెస్పాండెంట్
అద్దంకి అప్పన్న S/o.రాము, హిందు, వయస్సు 54 సంllలు, డోర్.నెం.30-9-88, బెస్తావీధి, రాజమండ్రి

పై నెంబరు పిటీషన్‌లో 5వ రెస్పాండంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారానూ,పోస్టల్ ద్వారాను సమన్సు పంపినప్పటికి మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 04-11-2024 తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం 10.30 నిllలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కాని వకీలు గారి ద్వారా గాని హాజరయి, మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడును
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎం.వి.రాఘవరెడ్డి
రాజమండ్రి 23-10-2024
అడ్వకేట్ ఫర్ పిటీషనర్ 9949130789

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.P. No. 8/2024

Between:
Sri Akula Srinivasa Rao, S/o. Satyanarayana, resident of D.No. 102-5-437, Block No.5, S.T.B.L.Gated Community, Venkatadri Gardens, Bommuru, Rajamahendravaram Rural, East Godavari District and R.J.C.J.C. ...Petitinoer
AND
Vanemreddi Shyam Phani & Others ...Respondents

R-11: Gavva Venkata Ganga Naga Raghavendra @ Nagu, S/o. Sivarjunarao, male, Hindu, aged 35 years, Business, resident of D.No. 1-18, Mangala Colony, Srungavruksham (V), Thondangi (M) and Kakinada District (Erstwhile East Godavari District) and Tuni J.C.J.C.

R-12: Gavva Sivarjunarao, S/o. Guruvulu, male Hindu, aged 50 years, Business, resident of D.No. 1-18, Mangala Colony, Srungavruksham (V), Thondangi (M) and Kakinada District (Erstwhile East Godavari District) and Tuni J.C.J.C.

R-15: Vanadi Arun Kumar, S/o. Not known, male, Hindu, aged 40 years, Business, resident of D.No. 13-6-2/1, Kotilingalapeta, Aryapuram, Rajamahendravaram Urban, East Godavari District and R.J.C.J.C.
11,12,15,...Respondents

పై నెంబరు పిటీషన్ లో 11,12,15 రెస్పాండెంట్లు అయిన మీకు [illegible] ది. 05-11-2024 [illegible] 10.30 [illegible]
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వి.సునీల్
రాజమండ్రి 23-10-2024
అడ్వకేట్, రాజమండ్రి

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, [illegible] నంబరు 5433/2024 [illegible] దస్తావేజు నంబరు 1610/1980 [illegible]
ఎ. పరమేశ్వరరావు
కొత్తపేట
అడ్వకేట్ & నోటరీ, కొత్తపేట
ది.21-10-2024
సెల్: 98495 64307

మహా రాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో కొత్తపేట
I.A.6/2024,O.S.10/2019

Between
కొవ్వూరి ఈశ్వర్ రెడ్డి ... వాది
మరియు
కొవ్వూరి సుబ్బిరెడ్డి వగైరా ... ప్రతివాదులు
To
(R7) కొవ్వూరి వీర్రెడ్డి S/o సుబ్బిరెడ్డి, వయస్సు 44, హిందూ, వ్యాపారం, D.No.1-73/6, తాతారెడ్డి వీధి, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం.
(R9) కొవ్వూరి [illegible] S/o సుబ్బిరెడ్డి, వయస్సు 57, హిందూ, వ్యాపారం, D.No.1-74/6 తాతారెడ్డి వీధి, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం.
(R10) మల్లిడి మంగాలక్ష్మి S/o వీర రాఘవరెడ్డి, వయస్సు 50, హిందూ, గృహిణి, D.No.4-81, రాయవరం గ్రామం, రాయవరం మండలం.

[illegible] ది.19-11-2024 [illegible] గం.10.30 [illegible]
T.M.K.Sarma,
Advocate,
Kothapeta-9849564708